క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

కొండమల్లేపల్లి : మండలంలోని కొల్‌ముంత లపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి గాను ఐదో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి.చంద్రకళ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మిగిలిన తరగతుల్లో ఖాళీ సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

ఆర్టీసీ బస్సులో సురక్షితం ప్రయాణం

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణికులు సురక్షితంగా ఇంటికి చేరుకోగలుగుతారని ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాంనగర్ బంధం వద్ద నిర్వహించిన 'ప్రజల వద్దకు ఆర్టీసీ' కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆర్టీసీ సంస్థ ప్రయాణికులకు కల్పిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులను వివాహ శుభ కార్యాలకు అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులున్నారు.

నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పరశురాంగౌడ్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : బీసీ ఉద్యోగుల సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని యల్లాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొక్క పరశురాంగౌడ్ ఎన్నికై నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన బీసీ విద్యార్థి సింహం గర్జన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

త్రిపురారం : అంగడిపేటలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని త్రిపురారం మండల మాల మహానాడు అధ్యక్షుడు నర్సింహ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ సంఘం సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో స్త్రీలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వెంకట్, కోళ్లి లక్ష్మణ్, యాదగిరి, చందా నరేష్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి స్పెల్‌బీలో విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండలో డిసెంబర్ 18న సాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్‌బీ పరీక్షలో పట్టణంలోని వర్డ్అండ్ డీడ్ ప్రైమరీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి సెమీ ఫైనల్‌కు ఎంపికై నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కలీమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షల్లో కేటగిరి-2లో వి. నిత్యశ్రీ, జి. హర్ష, ఎండి షోయబ్, అఫ్జాన్‌లతో పాటు కేటగిరి-3లో సీహెచ్ రాకేష్, ఎం. అఖిల్‌లు సేమి ఫైనల్‌కు ఎంపికైనట్లు తెలిపారు.

వ్యాసరచన పోటీలు

మిర్యాలగూడ టౌన్ : 'దేశాభివృద్ధిలో నరేంద్ర మోదీ పాత్ర' అనే అంశంపై పట్టణంలోని ప్రగతి హైస్కూల్‌లో విద్యార్థులకు బీజేపీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలను ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ మాలి రవీందర్‌రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బాణావత్ రతన్‌సింగ్‌నాయక్‌లు ప్రారంభించారు. ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చలమల సీతారాంరెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్యాం, కెఎల్ఎన్ కళాశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, నాగేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నాగభూషణం

చింతపల్లి : కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నెల్వలపల్లి గ్రామానికి చెందిన అంగిరేకుల నాగభూషణం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని పీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, దొంతం సంజీవరెడ్డి, పురుషోత్తంరెడ్డి, యాదగిరి, గోవర్ధన్, వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించాలని ఎంపీడీఓకు వినతి

మిర్యాలగూడ : మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు చెల్లించకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని వేములపల్లి సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, మండల పార్టీ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీటీసీ చల్లబొట్ల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

చేపల మార్కెట్ ఏర్పాటు కలేనా!

- రోడ్లపై విక్రయిస్తూ ఇబ్బందులు పడుతున్న మత్స్యకారులు
- సుమారు వేయిమందికి చేపల వేటపైనే జీవనాధారం



రోడ్డుపై చేపలు అమ్ముతున్న వ్యాపారులు

డిండి : ఉమ్మడి నల్లగొండ-మహబూబ్‌నగర్ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన డిండిలో మత్స్యకారులకు చేపలు విక్రయించేందుకు మార్కెట్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిజాంకాలంలో నిర్మించిన డిండి ప్రాజెక్టు, చేప పిల్లల ఉత్పత్తికి ఏర్పాటు చేసిన మత్స్య బీజక్షేత్రం స్థానిక మత్స్యకారులకు జీవనాధారంగా మారాయి. ఈ ప్రాజెక్టులో డిండి, వంగూరు, ఉప్పునుంతల మండలాల పరిధిలోని సుమారు వేయి మంది మత్స్యకారులు చేపల వేట కొనసాగిస్తున్నారు. స్థానికంగా మార్కెట్ లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి చేపలను విక్రయించే పరిస్థితి లేని కొంతమంది మత్స్యకారులు తక్కువ ధరకే వాటిని వ్యాపారులకు విక్రయిస్తూ నష్టపోతున్నారు. ఈ విషయంపై పలుమార్లు ప్రజాప్రతినిధులు, సబంధిత మత్స్యశాఖాధికారులకు వినతులు అందజేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని మత్స్యకారులు వాపోతున్నారు.

రోడ్డుపైనే విక్రయాలు..

స్థానికంగా మార్కెట్ లేక పోవడంతో కొంతమంది మత్స్యకారులు రోడ్డుపైనే చేపలు విక్రయిస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. అంతేగాక డిండి ప్రాజెక్టు చేపలకు మంచిగిరాకి ఉండడంతో కొంతమేర మత్స్యకారులకు లభం చేకూరుతుంది. లేకపోవతే చేపల అమ్మకానికి నానా ఇబ్బందులు పడాల్సి వచ్చేది. మత్స్యకారులాభివృద్ధికి చెరువులో చేప పిల్లలు ఉచితంగా వదలడం, సబ్సిడీపై వాహనాలు, వలలు అందిస్తున్నారు. అలానే ప్రభుత్వం డిండి మండల కేంద్రంలో చేపలు విక్రయించేదుకు మార్కెట్ స్థలం కేటాయించాలని కోరుతున్నారు.

స్థలం కేటాయించాలి



మత్స్యకారులాభివృద్ధికి ప్రాజెక్టులో ఉచితంగా చేప పిల్లలను వదలడం, సబ్సిడీపై వాహనాలు, వలలు అందించినట్లుగానే స్థానికంగా మార్కెట్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి.

– మేకల కాశన్న, మత్స్య సొసైటీ చైర్మన్, డిండి

మార్కెట్ ఏర్పాటు చేయాలి



డిండి ప్రాజెక్టులో పట్టిన చేపలను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయించడం ఇబ్బందిగా మారింది. స్థానికంగా మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని కోరినా ఎవరూ పట్టించుకోవడం లేదు. వెంటనే మార్కెట్ ఏర్పాటు చేయాలి.

– బల్ముల బాలస్వామి మత్స్యకారుడు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

మండల కేంద్రంలో చేపలను విక్రయించేందుకు స్థానికంగా మార్కెట్ లేకపోవడంతో మత్స్యకారులు ఇబ్బందికి గురవుతున్న మాట వాస్తవమే. మత్స్యకారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేపల మార్కెట్‌కు స్థలం కేటాయించాలన్న విషయాన్ని ఇప్పటికే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– మారయ్య ఎఫ్‌డీఓ, డిండి

కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు మహర్దశ వచ్చిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం 'మన ఊరు– మనప్రభుత్వం– మన పథకాలు' కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మండల పరిధిలోని దుబ్బతండాలో రూ.20లక్షలు ,మర్రిచెట్టుతండాలో రూ.55లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల సర్వతోముఖాభివద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేశ్‌గౌడ్, ఎంపీడీఓ శర్మ, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్‌గౌడ్, శిరందాసు కృష్ణయ్య, సర్పంచ్‌లు నేనావత్ శ్రీనునాయక్, ఇస్లావత్ చాందిలక్ష్మణ్, ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్, హన్మంతు వెంకటేష్‌గౌడ్, దీప్లానాయక్, మునుకుంట్ల వెంకట్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలను తీర్చడానికే సంక్షేమ పథకాలు



నిడమనూరు : మహిళ కళ్లకు అద్దాలు అమర్చుతున్న ఎమ్మెల్యే నోముల భగత్

నిడమనూరు : ప్రజల అవసరాల నుంచి పుట్టిన కష్టాలను తీర్చడానికి కేసీఆర్ సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశారని ఎమ్మెల్యే నోముల భగత్ శుక్రవారం అన్నారు. మండలంలోని పార్వతీపురంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. కంటి వెలుగు కార్యక్రమ తీరుతెన్నులు పరిశీలించిన ఆయన సైతం కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషికి చూపు ఎంతో విలువైనదని, చూపు లేక పోతే ప్రతిదీ కష్టంగా ఉంటుందన్నారు. దానిని గుర్తించి వారి కష్టాలు తొలగించి వెలుగు ప్రసాదించడానికే కంటి వెలుగుకు కేసీఆర్ శ్రీకారం చుట్టాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ, తహసీల్దార్ ప్రమీళ, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, డాక్టర్ మాధవ్, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, చేకూరి హన్మంతరావు, సర్పంచ్ బ్రహ్మన్న, తాటి పత్యపాల్, వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకట్ రెడ్డి బొల్లం రవి, మండలి సునీత రవికుమార్, కళావతి, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రైకార్ చైర్మన్‌కు పరామర్శ



రామచందర్‌నాయక్ తల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, రాష్ట్ర ఏబీఎస్ఎస్ అధ్యక్షుడు ఇస్లావత్ రామచందర్‌నాయక్, తిరుమలగిరి(సాగర్) తహసీల్దార్ ఇస్లావత్ పాండునాయక్ తల్లి ఇటీవల మృతిచెందింది. శుక్రవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఆమె దశదినకర్మలో రాష్ట్ర గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, నోముల భగత్, బానోతు శంకర్‌నాయక్, ఎమ్మెల్సీలు ఎంసీ.కోటిరెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్‌లు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ చెన్నయ్య, తహసీల్దార్ కేసీ. ప్రమీల, ఏబీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబురావు నాయక్, ఎంపీపీ పోకల శ్రీవిద్య పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను సాధించాలి

మిర్యాలగూడ : అమరుల ఆశయాలను సాధించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలంలోని ఇందుగుల గ్రామానికి చెందిన సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తండ్రి లింగారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. లింగారెడ్డి స్వాతంత్రోద్యమంలో, తెలంగాణ రైతాంగ ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించారన్నారు. నేటి యువత ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



లింగారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జూలకంటి రంగారెడ్డి

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్మన్

దేవరకొండ : తెలంగాణ వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని దేవరకొండ మున్సిపల్ చైర్మన్, శ్రీ గరుడాద్రి వేంకటేశ్వరస్వామి దేవాలయ అధ్యక్షుడు ఆలంపల్లి నర్సింహ అన్నారు. శుక్రవారం శ్రీ గరుడాద్రి వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ.6కోట్ల మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. నిధుల మంజూరికి కృషి చేసిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శి దొడ్డి అశోక్, కోశాధికారి శిరందాసు కృష్ణయ్య, వడ్త్య దేవేందర్, పానుగంటి మల్లయ్య, బెజవాడ నరేందర్, కర్నాటి పురుషోత్తం, భద్రయ్య, సుధాకర్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్, విజయ్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి



త్రిపురారంలో కంటి వెలుగు సెంటర్‌ను తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేస రవి

త్రిపురారం : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేస రవి అన్నారు. శుక్రవారం త్రిపురారం, రాగడపలో నిర్వహిస్తున్న కంటి వెలుగు సెంటర్‌లను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి కంటి పరీక్షపనితీరుపై సిబ్బందిని అడిగి పలు సూచలను చేశారు. కంటి వెలుగు సెంటర్‌లకు వచ్చే వారికి కనీస సౌకర్యాలపై దృష్టిపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రం పరిశీలన

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న రెండో రోజు కంటి వెలుగు కేంద్రాన్ని శుక్రవారం కంటి వెలుగు ప్రోగ్రాం స్పెషల్ టీం అధికారులు పరిశీలించారు. అనంతరం అక్కడికి వచ్చిన రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేసా రవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారులు సుధీర్‌కుమార్, ఉపేందర్, నిపున్, గ్రామ సర్పంచ్ కొత్త మల్రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ పసుపులేని శ్రీనివాస్, ఎఎన్ఎం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

300మంది హాజరు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో రెండు రోజుల్లో 300మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. అన్ని వసతులు ఉండటంతో త్వరిత గతిన పరీక్షలు జరుగుతున్నట్లు తెలిపారు. 156మంది దగ్గరి, దూరపు చూపువారికి కంటి అద్దాలు ఇచ్చినట్లు చెప్పారు. అలాగే 50మందికి ఆపరేషన్లు అవసరం కావడంతో ఆస్పత్రికి రెఫర్ చేశామని పేర్కొన్నారు.

అవినీతి ఏఓను సస్పెండ్ చేయాలి



మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ : జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో ఏఓగా విధులు నిర్వహిస్తున్న ఎండీ.జాఫర్ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నందున వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మాడ్గులపల్లిలో గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఏఓ జాఫర్ ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విద్యావలంటీర్ల నియామకంలో సీనియారిటిని పాటించకుండా డబ్బులకు ఆశపడి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఏఓపై సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సైదానాయక్, ధీరావత్ వీరన్న, ఉపేందర్, రవి, మంగ్తానాయక్ పాల్గొన్నారు.

బియ్యం త్వరితగతిన ఎగుమతిచేయాలి

కొండమల్లేపల్లి : లేవీ బియ్యం త్వరితగతిన ఎగుమతి చేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ సూచించారు. శుక్రవారం ఆయన చిన్నఅడిశర్లపల్లిలోని రైస్ మిల్లును తనిఖీ చేసి మాట్లాడారు. ఎంత ధాన్యం వచ్చిందని క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే భారత ఆహార సంస్థకు పంపాల్సిన లెవీ బియ్యం ఎగుమతుల విషయంలో వేగం పెంచాలని మిల్లర్లకు సూచించారు.

ఆర్థిక సాయం అందజేత

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన గట్టుపల్లి సంజీవరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి పదో తరగతి స్నేహితులు రూ. 79,401, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు రూ. 37,500, డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ నుంచి రూ. 58,500 మొత్తం రూ. 1,36,900 ఆర్థిక సాయాన్ని అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. అంతకుముందు సంజీవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరిమర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. హరిబాబు, సింగం ప్రవీణ్, శేఖర్, నాగేష్, పరమేష్, యాదగిరి, నాగస్వామి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

చందంపేట : మండలంలోని ముడుదండ్ల గ్రామానికి చెందిన ముత్యాలు మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన ముత్యాలు కుటుంబాన్ని శుక్రవారం ఆయన పరామర్శించి రూ.10వేలను ఆర్థికసాయంగా అందజేశారు. ఆయన వెంట నాయకులు లక్ష్మణ్‌నాయక్, నారయ్య, మున్నయ్య, మురళీ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

హాలియా : పట్టణానికి చెందిన ఆకాంక్ష హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ మోహన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11న సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి మండలంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆకాంక్ష హైస్కూల్ విద్యార్థులు ఆర్ గణేష్, సునీల్ పాల్గొని రాష్ట్రసాయి పోటీలకు ఎంపినట్లు తెలిపారు. ఈనెల 21 నుంచి 23 వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఆ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు ఉన్నం శ్రీనుబాబు, ప్రిన్స్‌పాల్ రవీందర్, వైస్ ప్రిన్స్‌పాల్ ఖరీం, పీఈటీ చంద్రశేఖర్ అభినందించారు.

గ్రామ స్థాయిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి



నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులతో కాంగ్రెస్ నేతలు

హాలియా : గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ సీఎల్పీనేత కుందూరు జానారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం అనుముల మండలంలోని యాచారం, అన్నారం, ముక్కమాల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. యాచారం గ్రామ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కుందూరు వెంకట్‌రెడ్డి, కట్టెబోయిన లింగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా శీలం శేఖర్, షేక్ హాసిఫ్, అన్నారం గ్రామ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సింగారపు మారయ్య, కేసాని నరసింహ, యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శిగా కట్ట రాకేష్‌రెడ్డి, తాళ్ల వినోద్, ముక్కమాల గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు కొలికి వెంకటేశ్వర్లు, రావులపాటి సురేష్లను తదితర కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, నాయకులు కుందూరు రాజేందర్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, గుర్రం అమరేందర్‌రెడ్డి, తిరుమలమ్మసత్తయ్య, మల్లేష్‌యాదవ్, కట్ట సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి గోనె వెంకటేశ్వరరావు, మాదవరెడ్డి, మహిళా అధ్యక్షురాలు అచ్చమ్మ, బూత్ కమిటీ కన్వీనర్ శంకర్, అత్తర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా మండల రవి



నిడమనూరు : బీసీ ఉద్యోగుల సంఘం నాగార్జున సాగర్ నియోజవక్గ వర్గ అధ్యక్షుడిగా మండలానికి చెందిన మండలి రవి కుమార్ యాదవ్ నియమితులయ్యారు. గురువారం నల్లగొడలో నిర్వహించిన సమావేశాల్లో నియోజకవర్గాల బాధ్యులను జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారని నియోజకవర్గ అధ్యక్షుడు మండలి రవికుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రధాన కార్యరద్శిగా పరుషురామ్‌గౌడ్‌ను నియమించారని తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీసీ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నిధులు లేకుండా పనులెలా చేపట్టాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన సభ్యులు



సమావేశంలో సమస్యలు లేవనెతుత్తున్న ఎంపీటీసీ వెంకటయ్య

హాలియా : గ్రామ పంచాయతీలకు వచ్చే ఎస్ఎఫ్‌సీ, 15వ ఆర్థిక సంఘం నిధులు ఎనిమిది నెలలుగా సరిగా రావడం లేదని, దీంతో పనులెలా చేపట్టాలని శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇస్తున్న ఏ మాత్రమ సరిపోవడం లేదని వాపోయారు. గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు సైతం సకాలంలో ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను బట్టి నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే మండలంలో ఉన్న 19శాఖలు గాను 9శాఖలు మాత్రమే తమ ఎజెండాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేర్ల సుమతి, ఎంపీడీఓ లక్ష్మి వైస్ ఎంపీపీ అరుణసత్యనారాయణ రెడ్డి, ఎంపీఓ బత్తుల వెంకటేశ్వర్లు, ఎంఈఓ బాలునాయక్, విద్యుత్ ఏఈ బాలు, ఏఈ నరేష్, ఏఓ సంతోషి, పశువైద్యాధికారి భరత్‌రెడ్డి, ఏపీఓ శ్యామల, ఏపీఎం కళావతి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో డబల్ బెడ్రూం ఇళ్ల వెనుక భాగంలో ఉన్న రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని జెడ్పీటీసీ తనయుడు పస్నూరి యుగేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం డబుల్ బెడ్రూం ఇళ్ల వెనుక భాగాన్ని ఆయన పరిశీలించారు. రజకులకు సంబంధించిన దోబీ ఘాట్ ప్రదేశం సీటితో ఉండటంతో దానిని వెంటనే తొలగిసామని హామీనిచ్చారు. అలాగే ధోబీఘాట్‌లో బోర్ వేయించి ట్యాంక్ నిర్మాణానికి కృషి చేస్తాన్నారు. ఆయన వెంట ఎంపిటిసి వస్కుల తిరుపతమ్మకాశయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

ముత్యాలుకు సన్మానం

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చెరుపల్లి ముత్యాలు ఎన్నిక కావడంపై శుక్రవారం పట్టణంలో రాష్ట్ర ఆప్కాబ్ మాజీ అధ్యక్షుడు యడవెల్లి విజయేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సలహాదారు వెంపటి శంకరయ్య ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టరు ఉడ్తూరు శ్రీనివాస్‌రెడ్డి, సురభి రాంబాబు, కోఆప్షన్ సభ్యుడు చాపల సైదులు, సైదాచారి, సైదులు, వెంకట్‌రెడ్డి, చిన్న సైదులు, అఖిల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలను ఏర్పాటు చేయాలని వినతి

పెద్దవూర : మండల కేంద్రంలో బీసీ విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ శుక్రవారం తహసీల్దార్ సైదులు గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు 400మంది బీసీ కులాలకు చెందిన నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, మండల అధ్యక్షుడు ఓరోజు శ్రీను చారి, ప్రధాన కార్యదర్శి మేకల పవన్, మేకల శివ పాల్గొన్నారు.

సంఘం భవనానికి నిధులు కేటాయించాలి

దేవరకొండ : బ్రాహ్మణ సంఘం భవనానికి ప్రభుత్వం నిధులు కేటాయించి పూర్తిచేయాలని ఆ సంఘం దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ వైద్యుల కృష్ణమూర్తి శర్మ అన్నారు. శుక్రవారం దేవరకొండలో నిర్వహించిన ఆ సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులుగా గారపాటి భాస్కరశర్మ, ఘంటసాల శివప్రసాదశర్మ, గౌరవ అధ్యక్షుడిగా సత్యనారాయణశర్మ, ఉపాధ్యక్షుడిగా చంద్రయ్య శర్మ, కోశాధికారిగా రవిప్రసాద్‌శర్మ, మీడియా కన్వీనర్‌గా గాదె గిరిధర్‌రావులతో పాటు మరికొంతమంది ప్రమాణ స్వీకారం చేశారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



త్రిపురారంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేవైఎం నాయకులు

దేవరకొండ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో బీజేవైఎం పట్టణశాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేశ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కృష్ణ, గణేశ్, మురళి, అంజయ్య,రెడ్డి శంకర్, రవి, భాస్కర్, సహదేవ్, చిలకరాజు శేఖర్‌రెడ్డి, మహేష్, వినయ్ పాల్గొన్నారు.

త్రిపురారం : విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సాగర్ రోడ్డుపై శుక్రవారం నిరసన వ్యక్తం చేసి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు పానుగోటి హరీశ్, నాయకులు నవీన్ కుమార్, నర్సింహ, మహేష్, శంకర్, మహేష్, నరేష్, శ్రీకాంత్, నాగరాజు, మహేష్, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

డిండి : విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం మండల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి స్టేజీ వద్ద శుక్రవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, రాములు, శ్రీనువాస్, రవి, నాగరాజు, కనకయ్య, రాకేష్, ఆంజనేయులు, మహేష్ పాల్గొన్నారు.